

ప్రతి మంగళవారం డయల్ యువర్ కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

ప్రతి సోమవారం జరిగే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ఇకపై ప్రతి మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను టోల్‌ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టర్‌కు తెలియజేయవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లా స్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకార కార్యక్రమం యథాతథంగా ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి జరుగుతుందని అర్జీదారులు, జిల్లా అధికారులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.

కొండెక్కిన కూరగాయల ధరలు

- సెంచరీ కొట్టిన టమాటా ధర
- పచ్చిమిర్చి కిలో రూ.140
- మిగిలిన ధరలూ రూ.40 పైనే
- బెంబేలెత్తుతున్న సామాన్య ప్రజలు



ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కూరగాయల ధరలు సామాన్యులకు దడ పుట్టిస్తున్నాయి. టమాటా, పచ్చిమిర్చి ధరలు సెంచరీ దాటేశాయి. కాకినాడ మార్కెట్‌లో శనివారం టమాటా రూ.100, పచ్చిమిర్చి రూ.140 అమ్మకాలు సాగాయి. మిగిలిన కూరగాయల ధరలు రూ.40కి తక్కువ లేవు. గత రెండు నెలల నుంచి ఎండలు మండిపోవడంతో స్థానికంగా కూరగాయ పంటలు తగ్గడంతో కూరగాయలు దిగుమతి తగ్గిపోయి ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

జిల్లా రైతులు గత రబీలో సాగు చేసిన టమాట పంట ఏప్రిల్‌లోనే పూర్తయ్యిందని, జిల్లా అవసరాల కోసం అప్పటి నుంచి చిత్తూరు జిల్లా, పుంగనూరు, పలమనేరు, అన్నమయ్య జిల్లా మదనపల్లి, పుంగనూరు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని హోల్‌సేల్ వర్తకులు పేర్కొన్నారు. ఏప్రిల్ చివరలో చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో టమాటా ధరలు భారీగా పతనం అయ్యాయి. మార్కెట్లో 25 కిలోల క్రేట్ రూ.50కి పలకని పరిస్థితి ఏర్పడింది. దీంతో పలువురు రైతులు టమాటాలను కోయకుండా పొలంలోనే వదిలేశారు. తరువాత ఎండలు విపరీతంగా కాయడం, ఇదే సమయంలో అకాల వర్షాలు పడటంతో టమాటా. తోటలు బాగా దెబ్బతిన్నాయి. అప్పటి నుంచి ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. సరిగ్గ రెండు నెలల కిత్రం.. మే మొదటి వారంలో కాకినాడ హోల్‌సేల్ మార్కెట్లో క్రేజ టమాటాలు (సుమారు 25 కిలోలు) రూ.150 ధర వుంది. రిటైల్‌లో కిలో రూ.10 చొప్పున విక్రయించారు. తరువాత క్రమేపీ పెరుగుతూ అదే నెల చివరినాటికి కిలో రూ.30కు పెరిగాయి. జూన్లో మరింత పెరుగుతూ వచ్చాయి. మొదటి వారంలో కిలో రూ.35కు, రెండో వారంలో రూ.40కి, మూడో వారంలో 50కి, చివర వారంలో ఏకంగా రూ.100కు చేరాయి. ప్రస్తుతం మదనపల్లి, పుంగనూరు మార్కెట్లలో క్రేట్ టమాటా రూ.1,700 నుంచి రూ.2 వేల పలుకుతోందని, రవాణా, కళాసీల ఛార్జీలు, ఇతర ఖర్చులు కలుపుకుని ఒక్కో క్రేట్ రూ.1,800 నుంచి రూ.2,100కు రిటైల్ వ్యాపారులకు విక్రయిస్తున్నామని చెబుతున్నారు. పచ్చిమిర్చి ధర కూడా గణనీయంగా పెరిగింది. శుక్రవారం కాకినాడ మార్కెట్లో రిటైల్‌లో కిలో రూ.140కి విక్రయించారు. జిల్లాలో పచ్చిమిర్చి పంటను చాలా ఎక్కువ సాగు చేస్తుంటారు. అది కూడా ఏప్రిల్లో అయిపోయింది. జిల్లా అవసరాల కోసం రావులపాలెం, ఏలూరు, తుని ప్రాంతాల నుంచి పచ్చిమిర్చిని దిగుమతి చేసుకుంటుంటారు. అయితే ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో కూడా పంట తగ్గిపోవడంతో ఒడిశా నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు వర్తకులు చెబుతున్నారు. అక్కడే (ఒడిశా) కిలో రూ.100 ప దుతోందని తెలిపారు. నెల రోజుల క్రితం పిచ్చిమిర్చి కిలో రూ.50 వుండగా, ఇప్పుడు మూడు రెట్లు పెరిగింది. అల్లం ధర చుక్కలను తాకుతోంది. రత్నా బట్టి రిటైల్‌లో కిలో రూ.200 నుంచి రూ.240కు అమ్ముతున్నారు. మిగిలిన కూరగాయల ధరలు సైతం క్రమేపీ పెరుగుతున్నాయి బీరకాయలు కిలో.80, బెండకాయలు రూ.50. దొండకాయలు రూ.30, వంకాయలు రూ.40 పలుకుతున్నాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

ఎపి జెఎసి ఉద్యమం విజయవంతం

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రంలోని దాదాపు 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులు చేపట్టిన 92 రోజుల సుదీర్ఘ ఉద్యమం విజయవంతం అయిందని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యమం విజయవంతం అయిన నేపథ్యంలో నేతలను కలిసి అభినందిస్తున్నట్లు తెలిపారు. డిఎ, పిఆర్‌సి బకాయిలు, సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితర 47 ప్రధాన డిమాండ్లతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌తో చర్చలు నిర్వహించగా 37 అంశాలు పరిష్కారమయ్యాయని వెల్లడించారు. పోరాటాలతో ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని లిఖితపూర్వకంగా ఇచ్చిందని అన్నారు. ఉద్యోగుల చరిత్రలోనే తొలిసారిగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ప్రతినెలా 3వ శుక్రవారం ప్రత్యేక గ్రీవిన్స్ నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తూ జిఒ జారీ చేసిందన్నారు. ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో ఐక్యమత్యం ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెఎసి నేతలు ఫణి పేర్రాజు, పితాని త్రినాథరావు, సంసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి-కాజులూరు

ప్రజల ముంగిటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు బిసి సంక్షేమం శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. ఆదివారం కాజూలూరు మండలం, దుగ్గుదుర్రు గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజల ముంగిటకు పరిపాలనను, ప్రభుత్వ సేవలను చేరువచేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు వివరించారు. పథకాలు అందుకుంటున్న వారి సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎం.భారతి మురళి, సర్పంచ్ పోతు వెంకట లక్ష్మి, తహశీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపిడిఒ రత్న రాజు సహకార సంఘ అధ్యక్షులు రేమెళ్ల చిట్టియ్య దొర, బిసి సెల్ కన్వీనర్ గుబ్బల యేసు రాజు, స్థానిక నాయకులు పోతు శ్రీనివాస్, యాళ్ల సత్తిబాబు, నాయకులు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి వేణు

అనుమతుల్లేకుండా తరగతులు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

గత సంవత్సరం ఆర్భాటంగా ప్రారంభించి నడుపుతున్న ఏలేశ్వరం శ్రీ చైతన్య పాఠశాలకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం నాయకుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓపెనింగ్ పర్మిషన్ మాత్రమే తెచ్చుకుని విద్యార్థులు తల్లిదండ్రులను మోసగిస్తూ శ్రీ చైతన్య యాజమాన్యం ఏలేశ్వరంలో పాఠశాల నడుపుతోందనన్నారు. పాఠశాల ప్రారంభించిన ఆరు నెలల్లోగా ప్రభుత్వ అనుమతులు పొందవలసి ఉండగా యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఇటీవల ప్రభుత్వ అనుమతులు కోసం దరఖాస్తు చేసుకున్న యాజమాన్యం ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసగిస్తూ ఎటువంటి అనుమతులకు దరఖాస్తు కూడా చేయలేదన్నారు. ఈ విషయమై ఎంఇఒ బి.అబ్బాయిని వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, శ్రీ చైతన్య యాజమాన్యానికి ఇప్పటికే రెండుసార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు.

కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

తెలుకుల, గాండ్ల తెలుకుల, దేవ తెలుకుల కులస్తుల కమ్యూనిటీ హాలు నిర్మాణం చేసుకునేందుకు స్థలం కేటాయించాలని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబుకు వినతిపత్రాన్ని అందించారు. ఆదివారం ఇరిప్రాకలో ఎంఎల్ఎ స్వగృహంలో ఎపి గాండ్ల, తెలికుల కార్పొరేషన్ డైరక్టర్ ఊయ్యూరి వర ప్రసాద్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందించారు.

స్విమ్మింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో ఆదివారం కాకినాడ జిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా స్విమ్మింగ్ జట్టు ఎంపిక చేశారు. గ్రూపు-1లో పిఎస్ రఘువందన్ గౌడ్, జెఎస్‌వి క్రితిన్, అనిష్క, పిఎస్‌వి.సాయి సుమంత్, సిహెచ్‌ఎల్ సుశాంత్, కెఎస్.లయ చౌదరి, గ్రూపు-2లో అన్స్‌రాయ్, కె.ముఖేష్, వి.మణికంఠ నవీన్, డికిల్, ఎస్ఎం.అర్జున్, డి.ఆహిల్, టిబిసి సాయి సాకేత్, ఆర్.జాన్, కె.షణ్ముఖశ్రీ సాయి, కె.తేజస్వి, దేవి, ఎం.సింధుజ, వై.జ్యోతికలు, గ్రూపు-3లో కె.దర్శిల్, పి.కౌశిక్ వర్ధన్, వైటి.రామ్, జి.నిశాంత్, ఎ.అభిష్, పి.ఇనోస్, జిబిఎల్.వైష్ణవి, సిహెచ్.హిమధ్యుతి, పి.తన్వి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 8, 9 తేదీల్లో గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగే ఆంధ్ర రాష్ట్ర జూనియర్, సబ్ జూనియర్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ స్కూల్ ఎండి సిహెచ్.విజయ్ ప్రకాష్, బిక్కిన సాయి, కాకినాడ జిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిరెడ్డి సతీష్, రాజు, ముఖ్య అడ్వైజర్ మంగా వెంకట శివరామకష్ణ, కోచ్‌లు భద్రం, ఎస్‌కెరాజా, వీరబాబు, నాని, సతీష్ పాల్గొన్నారు.

హోమియోపతి సురక్షితమైన వైద్య విధానం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఏ రకమైన అనారోగ్యాన్నైనా నివారించే సురక్షిత వైద్య విధానం హోమియోపతి అని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో హోమియోపతి పితామహుడు శామ్యూల్ హనీమన్ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. హోమియోపతి వైద్యమనేది శరీరం యొక్క సహజ వైద్యం ప్రక్రియలను ఉత్తేజపరిచేందుకు అత్యంత పలచబడిన పదార్థాలను ఉపయోగించే సంపూర్ణ విధానమని అన్నారు. మొక్కలు, ఖనిజాలు వంటి సహజ పదార్థాలతో హోమియోపతి మందులు తయారు చేస్తారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వైద్య విధానాన్ని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

సాగునీరు పూర్తి స్థాయిలో విడుదల చేయాలి

ప్రజాశక్తి-కాజులూరు

సాగునీరు పూర్తిగా విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కుయ్యేరు, కోలంక, పల్లిపాలెం గ్రామాల్లో రాజబాబు పంట పొలాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జూన్ మొదటి వారంలో నీరు విడుదల చేసినప్పటికీ పూర్తిస్థాయి నీరు విడుదల చేయకపోవడం వల్ల అటు దమ్ము చేసి వెదజల్లడానికి సాగునీరు అందడం లేదన్నారు. కనీసం ఆకు మడి వేసుకుందామన్నా నీరు అందడం లేదన్నారు. ఇప్పటికే నెల రోజులు క్రాప్ ఆలస్యమైందని చెప్పారు. రబీ పంట మరో నెల రోజులు వెనక్కి పోతుందని దీనివల్ల ప్రకతి నష్టాలు చవి చూడవలసి వస్తుందని, పంట కూడా దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. వ్యవసాయంలో అనేక రకాల నష్టాలు గురి కావలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా పూర్తిస్థాయి సాగునీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. కోలంకలో ఉన్నటువంటి పంట కాలవ గుర్రపు డెక్క తొలగించి మూసుకుపోయిన పంట కాలవను బాగు చేయాలని ఆయన కోరారు.


రైతులతో మాట్లాడుతున్న రాజబాబు


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

200 మందికి సుగర్ పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు చోడే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. సుమారు 200 మందికి సుగర్ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాయపురాజు, కోశాధికారి ఆదినారాయణ, దొమ్మేటి సాగర్, బి.శ్రీనివాసరెడ్డి, ధూళిపూడి వెంకటరమణ, సామా భగవాన్ పాల్గొన్నారు.


సత్కరిస్తున్న సభ్యులు

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా కడిమి శ్రీనివాస్

ప్రజాశక్తి-పెదపూడి

గొల్లలమామిడాడ సేవా సంస్థ లయన్స్ క్లబ్ శ్రీసూర్య అధ్యక్షునిగా కడిమి శ్రీనివాసు, కార్యదర్శిగా ద్వారంపూడి యువరాజారెడ్డి, కోశాధికారిగా ద్వారంపూడి వీర రాఘవరెడ్డి ఎన్నికయ్యారు. పూర్వపు గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బాదం బాలకష్ణ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బాదం బాలకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీ సూర్య అత్యంత ప్రతిష్టాత్మకమైన క్లబ్ అని జిల్లాలోని అత్యధిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్లబ్బుల సేవా ప్రతినిధులు దత్తు నాయక్, ఎం.రాజారెడ్డి, ఆర్ఎఆర్‌కె.చౌదరి, మురళీకృష్ణ, బ్రహ్మానంద రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాయుడు రాఘవులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భోజనాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పన్ పథకంలో భాగంగా ఆదివారం నిరుపేదలకు భోజనాలు అందించారు. పి.మల్లవరం పంచాయతీలో 25 మందికి భోజనాలు పంపిణీ చేశారు. వుంగరాల రవీంద్ర ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చోడే శ్రీనివాస్, కార్యదర్శి రాయపరాజు, కోశాధికారి ఆదినారాయణ, బి.శ్రీనివాస రెడ్డి, ధూళిపూడి వెంకటరమణ (బాబి), ఆనాల పాపారావు పాల్గొన్నారు.

డైరెక్టర్ శ్రీదేవికి ఎంపిపి అభినందన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎపి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన కాపవరపు శ్రీదేవిని ఎంపిపి రాయుడు సునీత అభినందించారు. చొల్లంగిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీదేవికి సాలువ, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, వారా సూర్యకుమారి, పలివెల శేషారావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలని వినతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగిలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు డ్రైనేజీలు నిర్మించాలని, సురక్షితమైన తాగునీరు పూర్తిస్థాయిలో అందించాలని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌ను కోరారు. చొల్లంగి గొల్లలపేటలో రహదారులు పల్లంలో ఉండడం వల్ల వర్షాకాలం నీరు రోడ్డుపై నిలిచిపోతోందన్నారు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. దీనిపై ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం చొల్లంగిలో మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బూరెల వెంకటరాజు, ఎంపిపి సునీత, కాపవరపు శ్రీదేవి, వారా సూర్య కుమారి, శివాజీ గణేష్, మాసా శ్రీనివాస్, నూకరాజు, వీర్రాజు, స్వర్ణ రాజు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, రేవు మల్లీశ్వరి, పోతుల రత్నకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఇ.మారుతీరావు పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న ప్రజలు

ఉన్నత విద్యారంగం అభివద్ధికి సమిష్టి కృషి

ప్రజాశక్తి-కాకినాడ

ఉన్నత విద్యా రంగం అభివద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి విసిలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జెఎన్‌టియుకె యూనివర్శిటీ వేదికగా జూలై 1, 2వ తేదీలలో రాష్ట్రంలోని ఉపకులపతులతో రెండు రోజుల పాటు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు ఐదవ సమావేశం ఆదివారం ముగిసింది. సెనేట్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో హేమచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన సదస్సు ఎన్నో నూతన ఆవిష్కరణలకు, ఆలోచనలకు స్థానం కల్పించిందన్నారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యకు జెఎన్టీయుకె దిక్సూచిగా నిలుస్తోందన్నారు. మెంటార్ వివేక్ సావంత్ మల్టీ-డిసిప్లినరీ ఎడ్యుకేషన్-ఫెసిలిటేటింగ్ త్రూ ఇంటర్-ఇనిస్టిట్యూట్ కనెక్ట్ అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్ గురించి వివరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లో అభివద్ధి చెందుతున్న ధోరణులపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పరిశ్రమలు, సమాజం యొక్క అభివద్ధి చెందుతున్న అవసరాలను, విద్యార్థులు, తల్లిదండ్రులు జాబ్ మార్కెట్లో అభివద్ధి చెందుతున్న పోకడలను గ్రహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్లు కె.రామ్మోహనరావు, పి.ఉమా మహేశ్వరి దేవి, సెక్రటరీ అండ్ కన్వీనర్ వై.నజీర్ అహ్మద్, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, జెఎన్‌టియుకె విసి జివిఆర్.ప్రసాదరాజు, చీఫ్ మెంటార్ వివేక్ సావంత్, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ బి.శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.


ముఖ్య అతిథులను సత్కరిస్తున్న ఫ్యాకల్టీ

బిసిలు ఐక్యంగా ముందుకు సాగాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గీయులు అత్యధిక ఓట్ బ్యాంక్ కలిగి ఉన్నారని అందువల్ల తమ హక్కులను, సీట్లను సాధించుకోవడమే కాక ఈ జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లను ఆయా రాజకీయ పార్టీలు కేటాయించాలని శెట్టిబలిజ సామాజిక వర్గీయ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం కాకినాడలోని రామారావు పేటలోని కళ్యాణ మండపంలో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. చొల్లంగి వేణుగోపాల్ అధ్యక్షత వహించగా సీనియర్ నాయకుడు నురుకుర్తి వెంకటేశ్వరరావు నేతత్వంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ సంఘ నాయకులు మాట్లాడుతూ తమలో చిన్న మనస్పర్ధల కారణంగా ఐక్యత లోపించిందన్నారు. కాకినాడ జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లను ఆయా రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ ఓట్లను మనమే వేసుకోవాలని అలా వేసుకుంటే పాలకులవుతామని లేని పక్షంలో ఆయా పార్టీలకు బానిసలుగా ఉంటామని సూచించారు. త్వరలోనే తమ సామాజిక వర్గీయులతో జెఎసి ఏర్పాటు చేస్తామన్నారు. ఏర్పడి వీరంతా జాతిని ఐక్యం చేసి జాగతి చేస్తారన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న బిసి రిజర్వేషన్లు 24కి తగ్గించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలు రాజకీయ తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, రాయుడు నాగేశ్వరరావు, వాసంశెట్టి రాజేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా, గీసాల శ్రీనివాసరావు, నురుకుర్తి కిట్టు, అనుసూరి ప్రభాకర్ రావు, పితాని శ్రీనివాసరావు, పెంకే వెంకటలక్ష్మి, కముజు శ్రీనివాసరావు, పితాని అన్నవరం, అనుసూరి చిన్నబాబు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న బిసి నాయకులు

కార్టూ'నిజం'





విద్యార్థులతో కథలను చదివిస్తున్న సిబ్బంది

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని పలువురు సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఆదివారం పాఠశాల విద్యార్థులతో చదవడం మాకిష్టం-సండే స్టోరీ టైం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో బాలసాహిత్యం, కథలకు సంబంధించిన పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులతో కథలు చదివించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకుని విజ్ఞానవంతులు అవ్వాలని సూచించారు. ప్రతి ఆదివారం గ్రంథాలయంలో నిర్వహించే చదవడం మాకిష్టం కార్యక్రమానికి విద్యార్థులను రావలసిందిగా కోరారు.

ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకం

ప్రజాశక్తి - గండేపల్లి, జగ్గంపేట రూరల్

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుకు వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకష్ణుడు అన్నారు. ఆదివారం రాగంపేట శివారు పరిణయ ఫంక్షన్ హాలులో జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన నిర్వహించిన సభలో రామకృష్ణుడు మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైనది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అన్నారు. అందులో వ్యవసాయానిది కీలకపాత్ర అని చెప్పారు. రైతు పంటలు బాగా పండించి ఆదాయం పొందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని చెప్పారు. వైసిపి పాలనలో నేడు రైతులు నిలువుదోపిడీకి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలనే స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలుకు టిడిపి కషి చేసిందన్నారు. నేడు జగన్ అరాచక పాలన వల్ల రైతాంగం అనేక కష్టాలు పడుతోందన్నారు. రైతు పండించిన పంట గిట్టుబాటు ధరకు అమ్ముకోలేని దుస్థితి ఉందన్నారు. ఆక్వా కల్చర్‌ను జగన్ ప్రభుత్వం ధ్వంసం చేసిందన్నారు. గుజరాత్ అమూల్ డైరీకి అమ్ముడుపోయిన జగన్ మన డైరీలను నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే మహిళలు, యువత, రైతులు, బలహీన వర్గాలను దష్టిలో పెట్టుకుని ఈ మినీ మేనిఫెస్టోలో హామీలిచ్చామని చెప్పారు. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని సష్టించి పేదరిక నిర్మూలనకు కషి చేస్తామని యనమల ప్రకటించారు. వైసిపి పాలనలో అభివద్ధి పూర్తిగా కుంటుపడిందని, తిరిగి రాష్ట్రం ప్రగతిపథంలో పయనించాలంటే చంద్రబాబును సిఎం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఈ దేశంలో శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని చెప్పారు.

నేరాలు ఘోరాలు


ప్రమాదంలో ధ్వంసమైన బైకు

బైకులు ఢీకొని ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం తోటపేట గ్రామం వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీకొని ఇద్దరు యువకులు మతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తోటపేట గాంధీ నగర్‌కు చెందిన గురజా సూరిబాబు (30) మరో వ్యక్తితో కలిసి హసన్‌బాద గ్రామం వైపు వెళుతుండగా హసన్‌బాద నుంచి ద్రాక్షారామం వైపు వస్తున్న పువ్వల సింహాద్రి (25) తోటపేట శివారు తోట సెంటర్ వద్ద వేగంగా బైక్‌పై వచ్చి ఢీకొన్నారు. తీవ్ర గాయాలైన వీరిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరు యువకులూ మతి చెందారు. ద్రాక్షారామ ఎస్‌క్మి వినోద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

గొల్లగూడెం గ్రామం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మూడేళ్ల బాలుడు మృతి చెందాడు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన సజ్జ హరీష్ అనే వ్యక్తి తాపీ పని చేస్తూ వత్తి కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సజ్జ హరీష్ అతని కుమారుడు క్రిష్(3) ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో ఆదివారం శుభకార్యానికి వెళ్తుండగా మండలంలోని గొల్లగూడెం వద్ద వాహనం ఢీకొనడంతో ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమించడంతో గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. దేవరపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

గంజాయి కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కొంత కాలంగా గంజాయిని విశాఖ ఏజెన్సీ ఏరియా నుంచి కాకినాడకు తీసుకువచ్చి అమ్ముతున్న నలుగురు వ్యక్తులను, నలుగురు బాల నేరస్తులను ఆదివారం వలసపాకలులో పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి 23 కేజీల గంజాయి, ఒక బైకును స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ వివరాలు వెల్లడించారు. బాల నేరస్తులు, నిందితులు పలుచోట్ల బైకుల దొంగతనాలు, టెంపుల్, షాప్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఆ డబ్బులతో గంజాయి కొని, గంజాయిని కాకినాడ తీసుకువచ్చి సేవించడం మరియు అమ్మడం చేస్తున్నారని తెలిపారు. నిందితులో పిట్టా రాజు, కాలాడి లక్ష్మణ్ వర్మ, జీరి శ్రీనివాస రెడ్డి, బావినిశెట్టి ప్రవీణ్ కుమార్, మరియు నలుగురు బాలనేరస్తులు ఉన్నారన్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరు పరిచినట్టు తెలిపారు. నలుగురు బాలనేరస్తులను జువెనైల్ హోమ్‌కు తరలించినట్టు తెలిపారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట వ్యవసాయఫారం వద్ద ఉన్న గోదావరి కాలువలో ఆదివారం సుమారు 35 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భీమేశ్వర స్వామి గుడికి వెళ్లే దారిలో ఉన్న అగ్రికల్చర్ ఫామ్ దగ్గరలో ఉన్న కాలువలో మృతదేహాన్ని గుర్తించారు. అతడి వివరాలు ఎవరికైనా తెలిస్తే 9440796568, 9701626505 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ తోట సునీత తెలిపారు.

పింఛన్ల సొమ్ము గల్లంతుపై ఫిర్యాదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలం వేట్లపాలెం ఒకటో సచివాలయం పరిధిలో వాలంటీర్ వద్ద రూ.72,000 పింఛను సొమ్ము గల్లంతుకావడంతో శనివారం సచివాలయం పరిధిలో పలువురికి పింఛన్ల పంపిణీ నిలిచిపోయింది. తాను లబ్ధిదారులకు పంపిణీ నిమిత్తం పంచాయతీ నుంచి తెచ్చిన సొమ్ము ఇంట్లో పెట్టగా శుక్రవారం అర్ధరాత్రి నగదు గల్లంతయ్యిందని వాలంటీర్ పంచాయితీ అధికారులకు చెప్పినట్లు సమాచారం. దీంతో ఒకటో తేదీ పింఛను సొమ్ము అందుకుండామని సాయంత్రం వరకూ ఎదురు చూసిన పలువురు లబ్ధిదారులు లబోదిబోమనడంతో ఎంపిడిఒ శ్రీలలితకు ఫిర్యాదు చేశారు. దీంతో సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దొరయ్య రచనల్లో సామాజిక స్పృహ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రముఖ కవి, విశ్రాంత ఉపాధ్యాయుడు శిడగం దొరయ్య రచనలు సామాజిక స్పృహ కలిగి ఉంటాయని విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో దశావతారాలు గ్రంథాలను ఆవిష్కరించారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ సామాజిక అంశాలను ప్రధాన ఇతివత్తంగా ఎంచుకుని దొరయ్య రచనలు చేసిన గ్రంథాలను పడాల చారిటబుల్ ట్రస్ట్ ముద్రించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణ రాజు, అడబాల రత్నప్రసాద్, చంద్రరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

శాంతి వర్ధన పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పులిమేరులోని శాంతివర్ధన సంక్షేమ పాఠశాలను ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి డి.రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గహంలో గదులను, మౌలిక సదుపాయాలను, పిల్లలకు అందజేస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నదీ లేనిదీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గహం నిర్వహణ, నైట్ వాచ్‌మ్యాన్ తదితర అంశాలను తెలుసుకున్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి పెద్దిరాజు



ముఖాముఖి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత జౌళి శాఖ ద్వారా పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు ఆ శాఖ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహాయ సంచాలకులు కురెళ్ల పెద్దిరాజు ప్రజాశక్తికి తెలిపారు. చేనేత రంగ అభివద్ధికి కషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్మికుల అభివద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఇంటర్వ్యూలో వివరించారు.

చేనేత సహకార సంఘాలెన్ని ఉన్నాయి. వాటి ఉత్పత్తి ఎంత.?

కాకినాడ జిల్లాలో 18 చేనేత సంఘాలు ఉండగా 8,900 మంది చేనేత కార్మికులున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 24 సంఘాలు ఉండగా 4,700 మంది, తూర్పు గోదావరి జిల్లాలో 9 సంఘాలు ఉండగా 2,500 మంది కార్మికులున్నారు. కాకినాడ జిల్లా పరిధిలో 4,500 మగ్గాలు ఉన్నాయి.ఇందులో సహకార రంగంలో 1500, సహకారేతర రంగంలో 3,000 మగ్గాలున్నాయి. చేనేత సహకార సంఘాల ఉత్పత్తి విలువ రూ.1.6 కోట్లు ఉంది. వీటి అమ్మకాల విలువ రూ.1.22 కోట్లు ఉంది.

ఆప్కో బకాయిలు ఎంత ఉన్నాయి.?

ఉమ్మడి జిల్లాలో ఉన్న 52 చేనేత సహకార సంఘాలకు సుమారు రూ.2.40 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఇందులో అధికంగా పెద్దాపురం గల చేనేత సంఘానికి రూ.35 లక్షల బకాయి ఉంది. ప్రభుత్వం త్వరలోనే వీటిని విడుదల చేస్తుంది.

పాలక వర్గాలు ఎలా పని చేస్తున్నాయి.?

ఉమ్మడి జిల్లాలో ఈనెల 6తో అన్ని పాలక వర్గాలు ముగుస్తున్నాయి. మళ్లీ 7 నుంచి వారినే రెన్యువల్ చేస్తారు.

వైఎస్సార్ నేతన్న నేస్తం ఎలా అమలవుతోంది.?

వైఎస్ఆర్ చేనేత సహాయం పథకంలో భాగంగా మగ్గం కలిగి, నేత మీద జీవిస్తున్న కార్మికుల కుటుంబానికి ఒక్కొక్కరికీ నెలకు రూ.2 వేల చొప్పున సంవత్సరానికి రూ.24 వేలు అందజేస్తున్నాం. గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా ప్రస్తుతం లబ్ధిదారులు గుర్తింపు ప్రక్రియ జరుగుతుంది. ఈ ఏడాది కోనసీమ జిల్లాలో 4,256 మంది, కాకినాడ జిల్లాలో 2697 మంది, తూర్పు గోదావరి జిల్లాలో 887 మందికి లబ్ధి చేకూరనుంది. ఈనెల తొమ్మిదవ తేదీ లోపు జిల్లా కలెక్టర్లకు నివేదిస్తాం. అప్రూవల్ అయిన తర్వాత ఈ నెలలోనే నేతన్న నేస్తం లబ్ధిదారులకు సొమ్ము జమ కానుంది.

త్రిఫ్ట్ ఫండ్ పథకం అంటే ఏమిటి.ఎలా అమలు చేస్తారు.?

సొసైటీలో నమోదయి నేత నేసిన ప్రతి కార్మికుడు మజూరిలో 8 శాతం పొదుపు చేస్తే మరో 16 శాతం జోడించి మొత్తం 24 శాతం ప్రభుత్వం ఈ పథతకం ద్వారా కార్మికులకు ఇస్తుంది. అలాగే సంఘాలకు 40 శాతం సబ్సిడీను కూడా ఇస్తుంది. సంఘాల ద్వారా దుస్తులు అమ్మకాలు జరిపితే 30 శాతం రిబేటు కూడా ఉంటుంది.

చేనేత పరికరాలు ఇస్తున్నారా..?

కాకినాడ జిల్లాలో 3 క్లస్టర్లు నడుస్తున్నాయి. వీటిలో ఉప్పాడ కాకుండా గతేడాది కొత్తగా ప్రత్తిపాడు, గొల్లప్రోలు క్లస్టర్లను ఏర్పాటు చేసాం. గొల్లప్రోలు, ప్రత్తిపాడులలో 220 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువ గల వివిధ పరికరాలను, చేనేత పనిముట్లను ఈ నెలలోనే అందజేస్తాం.

మార్కెటింగ్ ఇన్‌సెంటివ్ పథకం ప్రయోజనాలు ఏమిటి.?

ఈ పథకం ద్వారా చేనేత వస్త్రముల అమ్మకాలపై 20 శాతం రాయితీ ఇచ్చి అమ్మకం పెరిగేటట్లు చూసి దీని ద్వారా సభ్యులకు నిరంతరం పని కల్పించడమే పథక ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా చేనేత సహకార సంఘాలలో చేసిన వస్త్రాల అమ్మకాలపై రాయితీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో భరిస్తుంది.

నూలు సబ్సిడీ పథకం ఎలా పని చేస్తోంది.?

రాష్ట్ర ప్రభుత్వము ఈ పథకము ద్వారా 20 శాతం సబ్సిడీని నాణ్యమైన చీలప నూలు, రంగులు,రసాయనాలు ఆప్కో ద్వారా చేనేత సహకార సంఘాలకు సరఫరా చేస్తుంది.

అధునాతన ఉత్పత్తులపై శిక్షణ ఇస్తున్నారా.?

అధునాతన ఉత్పత్తుల తయారీపై పలువురు చేనేత కార్మికులకు ప్రతి ఏడాదీ శిక్షణ అందిస్తున్నాం. తాడిపర్తి, ఒమ్మంగి చేనేత సొసైటీలలో 40 మందికి ఈ నెల ఒకటో తేదీ నుంచి శిక్షణ ప్రారంభమైంది. 45 రోజులు పాటు ఈ ట్రైనింగ్ ఉంటుంది. శిక్షణలో పాల్గొన్న వారికి రోజుకి రూ.300 స్టై ఫండ్ కూడా ఇస్తున్నాం.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి-కొవ్వూరు

రాష్ట్రంలో సంక్షేమం, అభివద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనిరాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. ఆదివారం కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో దాదాపు కోటి 80 లక్షల నిధులతో చేసిన సిసి రోడ్లు, సిసి డ్రెయిన్‌లు, బీటీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం కొవ్వూరు మున్సిపల్ పట్టణంలో విస్తతంగా పర్యటించారు. మొత్తం 8 వార్డుల్లో 10 అభివద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కొవ్వూరు పట్టణంలో ఒకే రోజున దాదాపు రూ.కోటి 80 లక్షల నిధులతో వివిధ అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం సంతోషకరమన్నారు. 18వ వార్డు సత్యవతి నగర్, 23వ వార్డుల్లో మరో రూ.55 లక్షల విలువ గల నిధులతో చేసిన పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాటిని కూడా అతి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అలాగే మరో రూ.3 కోట్ల నిధులతో అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇందిరమ్మ కాలనీలో దీర్ఘకాలిక సమస్యగా ఉన్న సిసి రోడ్డు నిర్మాణం వైసిపి ప్రభుత్వ హాయాంలో పూర్తిచేయడం గర్వకారణంగా ఉందన్నారు. అలాగే దశాబ్దాల కాలం నుండి ఇందిరమ్మ కాలనీలో ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూశారని సిఎం జగన్ తీసుకొచ్చిన వెసులుబాటు కారణంగానే ఆ కల నెరవేరిందని హోమంత్రి తానేటి వనిత తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైరపర్సన్ భావన రత్నకుమారి, మాజీ ఎంఎల్‌సి శివరామకష్ణ, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


అభివృద్ధి కార్యక్రమాల్లోపాల్గొన్నమ మంత్రి వనిత

సేవ చేయడం ఒక వరం లాంటిది

ప్రజాశక్తి-కాకినాడ

చాలా మందికి కోట్లాది రూపాయలు ఉన్నా సేవలు చేయలేరని కేవలం ఆస్తితో సంబంధం లేకుండా సేవచేసి ఆదుకోవడం ఒక వరం లాంటిదని జిల్లా బిసి ప్రజాసంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం కాకినాడలోని ప్రతాప్ నగర్ ఏరియాలో కండిపోయిన వారి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 30 మంది రిక్షా కార్మికులకు బియ్యం, పంచదార, కందిపప్పు వంటి నిత్యవసరాల పంపిణీ కార్యక్రమాన్ని అంబులెన్స్ డ్రైవర్ కేబి అంబేద్కర్ నేతత్వంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆస్తి లేకపోయినా సేవలు చేసే గుణం ప్రతి మనిషిలో ఉండాలన్నారు. అందుకు అనుగుణంగా అంబేద్కర్ తాను దాచుకున్న, ఇతర దాతల సహాయంతో పేదలకు ప్రతినెలా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. అంబేద్కర్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి దొమ్మేటి సుధాకర్, వన్టౌన్ సిఐ వి.కష్ణ సేవా సంస్థ నాయకులు కండిబోయిన కష్ణ కిషోర్, కె.నాగ రమేష్, గువ్వల ప్రసాద్, పోలిపల్లి రాజు, రెడ్డి గంగాధర్, రాయుడు వీర వెంకట సత్యనారాయణ, వాసంశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

మరిడమ్మ జాతరలో యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - పెద్దాపురం

37 రోజుల పాటు జరిగే పెద్దాపురం మరిడమ్మ జాతరకు 3వ ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ జనంతో కిటకిటలాడాయి. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావు పర్యవేక్షణలో సేవలందించారు. ఎస్‌ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. దాకారపు కామరాజు, ముమ్మన వెంకట ప్రకాశం, బైలపూడి సత్యనారాయణ, దాకమిల్లి రమేష్, చల్లా సత్యనారాయణ, చీపురుపల్లి అరుణ, బొండాడ అప్పలరాజు సేవలందించారు.


మరిడమ్మ జాతరలో యాత్రికులు

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సిఆర్‌పిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో బోడసకుర్రు లోఫాస్టర్ స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్ గుత్తాల జ్యోతి బాబు ఆధ్వర్యంలో 100 మంది నిరుద్యోగ మహిళలకు ఆదివారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అధినేత ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ స్వర్ణ లత మాట్లాడుతూ సబ్సిడీ ధరకు అనగా రూ.3500వేలకే పేద, నిరుద్యోగ మహిళలకు నలభై రోజులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన ప్రతి మహిళకు రూ.3500లకు మిషన్ అందజేశామన్నారు. కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లాల ఎంఎల్‌సి బొమ్మి ఇశ్రాయెల్ పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా సిఆర్‌పి ఫోర్స్ ఇండియా అధినేత ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ గుడివాడ పాల్ ప్రసాద్, అమలాపురం పట్టణ వైసిపి నాయకులు సంసాని నాని, గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

టిడిపి యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రను టిడిపి నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. దివిలిలో బస్సు యాత్ర నిర్వహణపై ఆదివారం నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఈ నెల 5 తేదీన ఈ బస్సు యాత్ర పెద్దాపురం చేరుకుంటోందన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి) టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, ఎలిశెట్టి నాని, కందుల విశ్వేశ్వరరావు, నూనె రామారావు, కృష్ణమూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

పర్యావరణం పట్ల ప్రేమతో పాటు బాధ్యత ఉంటేనే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలమని చేయూత సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రవి కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ భారత్‌లో భాగంగా స్వచ్ఛ్ కాకినాడ చేయాలనే సంకల్పంతో వాకలపూడి ఎన్‌టిఆర్ బీచ్‌లో సంస్థ ప్రతినిధులు, రోటరీ చేయూత భవన్ చిన్నారులు, స్థానిక ప్రజలు కలిసి స్వచ్ఛ్ సాగర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీచ్‌లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను ఏరివేసి శుభ్రం చేశారు. ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు బీచ్ క్లీన్ అప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆసక్తి గలవారు పాల్గొనవచ్చునని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పర్యావరణ సహ కలిగి, ప్రకతి ప్రేమికులుగా ఉండి బాధ్యతతో వ్యర్థ పదార్థాలను సక్రమంగా నిర్వహిస్తేనే మానవాళికి శ్రేయస్కరం తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత సంస్థ కార్యదర్శి అలీం, ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి, అసోసియేట్ అధ్యక్షుడు బాషా, సభ్యులు అజహర్, పవన్, మాధవ్, చక్రి, వెంకీ, సత్యనారాయణ, మనోజ్ చుగాని మహిళా విభాగం అధ్యక్షురాలు సురభి శారద, అంగడ లక్ష్మీ, సుల్తానా, రేఖరెడ్డి పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లో మార్పు అవసరం

ప్రజాశక్తి -తాళ్లపూడి

అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరు ఆహారపు అలవాట్లు మార్చుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యంతో జీవనం కొనసాగించవచ్చునని న్యూట్రీస్ నిస్ట్ ప్రసాద్ అన్నారు. తమ ప్రచారంలో భాగంగా సంచార వేన్ లో ఆదివారం తాళ్లపూడి వచ్చిన ఈ బందం డబ్లుహెచ్ ఓ సూచనలతో ఎక్కువ పోషకాలు తక్కువ కేలరీలు గల టేడ్లి సూపర్ జి పేరుతో తయారుచేసిన ఒక పోషకాన్ని ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జ్యూస్ ని ప్రజలకు పంపిణీ చేశారు.

వాసవి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

స్థానిక వాసవి. క్లబ్ ఆధ్వర్యంలో గవర్నర్ అధికార పర్యటన విజిట్ కార్యక్రమం లో భాగంగా పలు సేవా కార్యక్రమాలను ఆదివారం నిర్వహంచారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు పౌష్టిక ఆహార కిట్లు, నిరుపేదలకు బియ్యం, ధవళేశ్వరం పలుకు స్పీచ్ ట్రైనింగ్ బదిరుల ఆశ్రమం నికి పుస్తకాలు అందజేశారు. ఉచిలి మండల ప్రజా పరిషత్ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, తోపుడు బల్ల వర్తకులకు గొడుగులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ వాసవియన్ సిల్వర్ స్టార్ మండవల్లి మురళీ కష్ణ కుమార్ చేతుల మీదుగా వీటిని అందజేశారు కార్యక్రమంలో యెండూరి వెంకట రమణ కుమార్, కొనుగోళ్ళ రాజా సుబ్బారావు, రెక్కలు వెంకటేశ్వరరావు, పులవర్తి నాగేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు పేరూరి నాగేశ్వరరావు, కార్యదర్శి పట్నాల నాగరాజు, కోశాధికారి వెచ్చ నాగవెంకట సుబ్రహ్మణ్యం, వెచ్చా గోపాల కష్ణ మూర్తి, రూపేంద్ర, చిట్టూరి రామారావు, ఉప్పలపాటి సతీష్, మణికంత, గోపాల్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

యువతకు అండగా టిడిపి : అనంతలక్ష్మి

ప్రజాశక్తి -కరప

యువతకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. ఆదివారం కరప మండలంలోని నడకుదురులో రాష్ట్ర టిడిపి పిలుపు మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ, 'వస్తున్నా- మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి 4వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి మొదటి విడతలో మేనిఫెస్టో కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేశారు. పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు దార్శనికుడన్నారు. ఆయన పాలనలో కియా మేడిన్ ఆంధ్రప్రదేశ్, సెల్‌ఫోన్ మేడిన్ ఆంధ్రప్రదేశ్‌గా ఉంటే.. వైసిపి పాలనలో గంజాయి, జె.బ్రాండ్ లిక్కర్, ఇసుక మాఫియాలను మేడిన్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాలూ నాశనమయ్యాయని, అన్నింటికన్నా ముఖ్యంగా యువత తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నమ్మించి మోసం చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో పాదయాత్ర చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దగా చేశారన్నారు. నాలుగేళ్లు గడుస్తున్నా నేటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, జాబ్ కేలండర్ ప్రకటనలకే పరిమితమైందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు, తర్వాత అభివద్ధి అంటే ఏమిటో తెలుగుదేశం పార్టీ చూపించిందన్నారు. అభివద్ధి వికేంద్రీకరణ చేసి చూపించిన పార్టీ టిడిపి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసిలు బుంగా సింహాద్రి, మట్టా ప్రకాష్ గౌడ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి గండి వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చీపురుపల్లి జయేంద్రబాబు, కోటగిరి మహేంద్ర బాబు, యాసలపు కన్నబాబు, మిరపల సూర్య ప్రకాష్, దొమ్మేటి వెంకటరమణ, పెమ్మాడి శ్రీను, ఆట్ల గోవిందరాజు, వై.సుకుమార్, పలివెల జానకి రామయ్య, మద్దూరి స్వామి, పేపకాయల సత్తిబాబు, మాతా అబ్బాయి, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి త్రిమూర్తులు, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, పచ్చిపనీడి చిన్నబాబు, చల్మాజీ, గంజా రాంబాబు, పిల్లి విజయ్ గోపాల్, కోసూరి ఈశ్వరరావు, జల్దాని నూకరాజు, యనమదల దొరబాబు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు తదితరులు.

యానాం వార్తలు


విజయలక్ష్మి దంపతులకు సత్కారం

విజయలక్ష్మి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - యానాం

స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సైన్స్ ఉపాధ్యాయునిగా సేవలందించిన పెద్దింటి విజయలక్ష్మి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నళిని కుమారి ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకరరావు ఆమె సేవలను ప్రశంసించారు. అనంతరం విజయలక్ష్మి దంపతులను పలువురు సత్కరించారు.

విద్యాశాఖ అధికారిగా వివేకానంద

ప్రజాశక్తి-కాజులూరు

కాజులూరు ఎంఇఒగా కె.వివేకానంద నియమితులయ్యారు. ఇంతవరకు ఇక్కడ పని చేసిన ఇన్‌ఛార్జి ఎంఇఒగా కెవివి.సత్యనారాయణ తిరిగి కాకినాడ పిఆర్.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమతులయ్యారు. మండల విద్యాశాఖ అధికారిగా వచ్చిన వివేకనంద రామచంద్ర ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చారు. సోమవారం కాజులూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

యాత్రికులకు పులిహోర పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మ జాతర సందర్భంగా ఆదివారం అధిక సంఖ్యలో వచ్చిన యాత్రికులకు బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పులిహోర, మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చర్ల రామారావు, రావులపర్తి విజయ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిముల సమస్యకు ఆదిరెడ్డి పరిష్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జమాత్ ఉల్ ఖురేషీ సంఘం సభ్యులకు సంఘ పరంగా నెలకొన్న సమస్యను వారు ఆదిరెడ్డి వాసు దష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయన సమస్యను పష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో సంఘ సభ్యులు ఆదిరెడ్డి వాసును కలిసి కతజ్ఞతలు తెలిపారు. టిడిపి నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షురాలు ద్వారా పార్వతి సుందరి, సంఘ అధ్యక్షులు వాహెద్ ఖురేషీ, సభ్యులు నాజిల్ మౌలానా మదానీ, ఫహీం బాషా తదితరులు ఆదిరెడ్డి వాసును కలిసిన వారిలో ఉన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధిలో పాత్రికేయుల కృషి

ప్రజాశక్తి కాకినాడ రూరల్

ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల ఆటల అభివద్ధికి, క్రీడా సంస్కృతిని బలోపేతం చేయడంలో క్రీడా పాత్రికేయుల కృషి అభినందనీయమని రాష్ట్ర టెన్నికాయిట్ అధ్యక్షులు వైడి.రామారావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్రీడా పాత్రికేయుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహిరంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అన్నారు. సాధారణ ప్రజల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో వార్త పత్రికలు క్రీడల కోసం ప్రత్యేక కాలమ్ కేటాయించి ప్రత్యేకంగా పాత్రికేయులను నియమించినట్టు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణ రాజు, డాక్టర్ కె.వెంకటరమణ, రవిశంకర్ పట్నాయక్, పెండెం శ్రీదేవి, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సమక్షంలో బొమ్మూరు గ్రామంలో జెఎల్‌బి నగర్ నుంచి టిడివి, జనసేన పార్టీలకు చెందిన పలువురు వైసిపిలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా చందన మట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు అందుతున్న ఫలాలకు ఆకర్షితులై టిడిపి, జనసేన పార్టీల నుంచి వైసిపిలో చేరారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల.బాబు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ముద్దల అను, జెసిఎం కన్వీనర్లు విష్ణు మూర్తి, రాజమౌళి, మచ్చెట్టి శివ పాల్గొన్నారు.

శాకాంబరిగా వాసవి అమ్మవారు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని కోట గుమ్మం సెంటర్లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి అమ్మవారిని ఆషాడమాసం సందర్భంగా వివిధ రకాల కాయగూరలతో శాకంబరిగా అలంకరించారు. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు చెక్కా సూరిబాబు ఆధ్వర్యంలో పూజించి దర్శనాలు చేసుకున్నారు.

గాయపడిన వృద్ధురాలికి సాయం

ప్రజాశక్తి-మామిడికుదురు

పెదపట్నం వాసి కోరుకొండ బాబ్జీరావు భార్య మేరీగోల్డ్‌కు చేయు విరిగి ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతోంది. ఆమెకు సిద్ధార్థ యువజన సంఘం ఆదివారం రూ.ఐదు వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ గోగు శరత్ కుమార్, భత్తుల సిద్ధార్థ కుమార్, కోరుకొండ త్రిమూర్తులు, గోగు రామమూర్తి, తాడి శుభకరరావు, ఈశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.